# నాన్న వద్దన్నాడు

'నిన్ను ఇంటికి దిగబెట్టా లేమిటి?' అడిగాడు సూర్యం కాంతాన్ని.

'అక్కరేదేమిటి మరి?' అంది కాంతం.

"ఇదేం బావులేదు నీతోటి తిరగడమైనా మానుకోవాలిగాని. మా ఇల్లు ఆకొసనీ మా ఇలు ఈ కొసనీ. ప్రియూని వర్సిటీ చదువుతున్నావ్; పదెనిమిదేళ్ళు వెళ్ళి యుంటావు, మైనార్టీ వెళ్ళి వోటింగు హక్కు వొచ్చేటటున్నా సినిమానించి ఒక్కర్తివి ఇంటికి వెళ్ళలేవుట. నిన్ను చూసి అభ్యుదయ స్త్రీ లోకం సిగ్గుపడుతుంది," అన్నాడు సూర్యం.

"పరవాలేదు అభ్యుదయ స్త్రీలోకంలో అందరూ ఆడవాళ్ళేగా సిగ్గుపడినంత మాత్రాన్ని ఆడదానికి పోయిందేమీ లేదు పద.'

"అయితే దిగబెట్టక తప్పదంటావు?'

"అవా! తప్పదు."

"ఇది ఘోరం నిన్నిప్పుడు గాంధీనగరం దిగబెటి నేను అక్కణ్ణించి జగన్నాథపురం వెళ్ళేసరికి పన్నెండూ అవుతుంది. అప్పుడెళ్ళి ఆకేరేజీ మెతుకులు తిన్నా! ఆడదానివి గదా నీక్కొంచెం గూడా జాలి లేదేమి?'

"పోనీ మాయింటికొచ్చి భోంచేసి వెళ్ళు కూడదన్న వారెవరు?"

"నీ అయిడియా లన్నిట్లాగే వుంటాయి యిది అన్యాయంగా వుంది. మా యింట్లో తిని వెళ్ళినాకేరేజీలో అన్నం అవతల వారెయ్యటానికి ఎందుకొచ్చిన సలహాలు పోనీద్దు"

'పోనీ పారేసేం యిష్టం లేకపోతే మళ్లీ కడుపునిండా తిందూ!

'బావులేదు. రేపట్నించీ నీతో తిరగడమే మానుకుంటాను. నన్ను ఇవాళికి రక్షించి నువ్వు రిక్షా ఎక్కు. నేనిలా పోతాను. ఇంతట్లో నీకేమీ మానభంగమై పోదులే—'

'అంతేలే—సినిమా ఎంజాయ్ చెయ్యడానికి నేను నీకొక్కవాలి. ఇంటికి దిగబెటడానికి మట్టుకు నాకు నువ్వక్కర్లేదు. ఆహా! మీ మొగజాతి గుణం చూపించావులే'

'ప్లీజ్ వాకవకాళం లేని విషయంలో ఎందుకలా విస్తారంగా మాట్లాడతావ్? చెప్పినట్టు విను. రేపు మళ్ళా కలుస్తారా!'

చివరికి కాంతానికి రిక్షా వాణ్ణీ. రిక్షావాడికి డబ్బులిచ్చి వొప్పచెప్పి సూర్యం ఇంటి ముఖం పట్టాడు.

అతనికి ఆశ్చర్యం వేసింది.

కాంతి మెవరు, తనెవరు?

కాంతి మెవరో తనకింకా పూర్తిగా తెలియదు.

తను మోటారు ట్రాన్సుపోరు కంపెనీలో గుమాస్తా. అయిదు నెలకిందటే యీ వూరొచ్చాడు. హోటల్లో తింటూ లాడ్జిలో వుంటున్నాడు.

మూడు నెల క్రితం వొక బట్టతలాయన పార్సిలాఫీసుకి వొచ్చి ఏదో పార్సిలు రాజమండ్రీ పంపిస్తూ ఫారం నింపకపోగా, తను అడిగిన ప్రశ్నలకి సమాధానాలుకూడా చెప్పకుండా తనకేసి మాస్తూ కూచుండి పోయాడు. ఉండుండి, 'అబ్బాయీ, నీపేరు రామసూర్యనారాయణ కాదూ?' అనేశాడాయన. సూర్యం ఒటి

## 'వాహిని'

మని కలం టేబిలుకేసి కొట్టాడు...కొత్త వాడనైనా లక్ష్యపెట్టక "ఎవడండి చెప్పేది మీకూ?" అన్నాడు. తనకా పేరంటే వొళ్ళుమండి యూనివర్సిటీకి డబ్బు కూడా కట్టి గూరఫ్ అని మార్చుకుంటే ఇంకా ఈయనెవడో రామ సూర్యనారాయణా బుచ్చి సుందర సుబ్బరామయ్యా అని పిలుస్తా డేమిటి?

ఆయన వూరుకోలేదు. 'ఎవడో చెప్పే దేమిటి? నీ అష్టాక్షర నామత్వం, పేరంటే సూర్యం అని మార్చు కొనుండొచ్చుగానీ అష్టాక్షర గుండ్రంగా చెయ్యలేవుగదుటోయ్ నువ్వు! లాయరు వెంకట్నారాయణ గారి కొడుకువి కాదూ?' అంటూ ఆయన సగం సేపు బోలెడు నవ్వేసి, సగంసేపు బోలెడు చెప్పేసి కొసకి మీది మాదీ ఒకవూరే అన్నాడు.

ఆ కథ సూర్యానికి తెలీదు. ఎందుకంటే సూర్యం వాళ్ళనాన్న, 'లా' అయిపోగానే విశాపట్నం వెళ్ళిపోయేరు ఏకంగాను.

'కాని నాకు మీ అన్నదమ్ములిద్దరూ గురే, మీ నాన్నగారుండటప్పుడు—అంటే సరిగా అయిదేళ్ళకిందట నేను విశాఖపట్నంలో మీ యింటికొచ్చి పదిహేను రోజులున్నాను.'

తిష్టవేశాడు గాబోలు, కేసుగల్చిందో లేదో, నాన్నగారింతే. కేసుగల్చినా గెలవక పోయినా, క్లయింటు ఫీజిచ్చినా ఇవ్వక పోయినా, క్లయింటు బ్రాహ్మడైతే చాలు, ఇంట్లో పెట్టి మేపేవాడు.

అందుకే ఆయన గోదావరి జిలాలో మాగాణి అంతటినీ అమ్మేసి మరీ పోయినాడు.

'వొస్తూవుండు. మాయిలు గాంధీనగరంలో మీరూ మేమూ కావలసిన వాళ్ళం. ఇప్పుడంటే లేదు గానీ మీ నాన్నగారుండే టప్పుడు మనకి రాకపోకలుండేవి' అంటూ ఆబట్టతలాయన తన ఇంటి అనవాళ్ళు చెప్పి వెళ్ళాడు.

ఆబట్టతలాయన కూతురే కాంతం.

పద్దెనిమిదేళ్ళుంటుంది గాని, అదిమన్నపై వుంటుంది. వొళ్ళు మాత్రం కనీసం యిరవై ఏళ్ళది. అతనీ దాంతో మనకేమిటి—అవాం. సంగతొచ్చింది గాబట్టి, అనుకోడం.

తను సుబ్బారావుకోసం గాంధీనగరంలో వీళ్ళింటి పక్కవీధి వేపు వెళ్ళడం, ఆవేళ ఆయన వీధి గుమ్మంలో నిలబడి మళ్ళీ అరి కాలుమంట నెత్తికెక్కేటట్టుగా అబ్బాయ్ రామసూర్యనారాయణా' అంటూ [illegible] పోయేకూడకటు సవరించుకుంటూ గుమ్మం దిగిరాడమీదికి రావడమూ - సూర్యానికి బాగా జ్ఞాపకం. ఇంకా చాలా రోజులు జ్ఞాపకంవుంటాయి కూడానూ.

వాళ్ళాయనని కొడుకుల్నీ కూతుళ్ళి ద్దర్నీ చూశాడు సూర్యం. రామ సూర్నారాయణ్ణి వాళ్ళందరూ చూశారు. ఈ రామ సూర్నారాయణన్న పిలుపు ఆవేళ వాళ్ళి


మీ సౌందర్యపోషణకు-రవి టాయిలెట్స్




రవి గ్లిసరిన్ సోప్
మీ శరీరలావణ్యమును వృద్ధి చేయును
రవి వెజిటబుల్ హేరాయిల్: మీ కేశములను విరివిగా పెంపొందించును.
రవి స్నో: మీ ముఖ విలాసమును అభివృద్ధి చేయును.

సోల్ ఏజంట్లు:
ది న్యూ స్టార్ & కో. మద్రాసు-21.

SWASTIK



నిరీక్షణ

—చిత్రం: అచ్యుతరావు]

# ★ నాన్న వొద్దన్నాడు ★

చ్చిన కాఫీలో తీపికన్నా మొహం మెత్తింది. దాంతో పదిరోజులపాటు అటు వెళ్ళడమే మానేసి సుబ్బారావునికూడా కలవలేదు.

ఒక్కొక్కళ్ళ పరిచయం అలా మొదట్లోనే వికారిస్తుంది.

ఆ పదిరోజుల తర్వాతేనా;

'రామండోయ్, రామనూ...'

ఆడగొంతుక. నడిబజార్లో పెద్దవాళ్ళముల్లో ఎవరైనా వింటారు. వాళ్ళో తప్పేంలేదు.

పాపం, 'రామనూర్నారాయణ' ఆగేడు. సైకిలు దిగేడు.

అబ్బబ్బ. ఈ కాకినాడ ఆడపిల్లలు ఎంత ధైర్యస్తులు! అనుకున్నాడు వెనక్కి తిరిగి చూసి—అగుగో ఆ వేళ బట్టతల గూడ లేదూ, ఆయన కూతుర్లావుంది. పేరేమిటి చెప్మాఅంది, ఆ, కాంతం. కాదు; గట్టిగా 'ఏమమ్మా వెంకటలక్ష్మి సూర్యకాంతమ్మా'! అనాలనిపించింది; చెప్పొద్దూ!

ఇంటికి పిలిచేగాని వొదిలిందిగాదు.

అంతేగాదు. వాళ్ళ నాన్న లేదూ, ఆయన చెప్పేపన్లకి అర్థంవున్నట్టు కనిపించదు. మొన్న పదిరోజులకిందట అకార్తుగా పట్టుకుని లోపలికి తీసుకుపోయి ఈ టిఫినూ కాఫీ అరగిస్తేగాని విడిచిపెట్టలేదు. కాగా, ఇప్పుడు కాంతం తీసుకువెళ్ళాక కాసేపు మాటాడేసి వెంటనే వస్తే పోయేదానికి మళ్ళీ పాపం పెళ్ళాన్ని శ్రమపెట్టాడు. కాఫీపెట్టమని కొడుకు చేతికి డబ్బులిచ్చి హోటలుకి పంపబోతూవుంటే సూర్యమే అడ్డొచ్చాడు.

దాంతో విడిచిపెడితే బాగానేవుణ్ను. అతను తిన్నగా ఆ మాటా యీ మాటా మాటాడుతూ బజారుకనివొచ్చి, జగన్నాథపురమూ వొచ్చేసి, తనలాడ్జీ మానీ, పెదవి విరిచి 'ఛఛ్ఛ, లాభంలేదు. మా యింటికొచ్చెయ్. ఓగది ఖాళీచేసిస్తా. అఫీసుకి దగ్గర' అన్నాడు.

ధుమపడ్డంతా అయింది!

అయితే—ఆ మర్నా.

సుబ్బారావు సినిమాలో కనబడి, 'ఏంరోయ్, రావడం మానేశావ్?' అనడిగాడు.

'ఛ్ఛ ఏం లేదురా!'

'నాకు తెలుసురా! నిన్నా లచ్చయ్య బాగా పట్టేసుకున్నాడే!'

'ఏ లచ్చయ్యరా?'

'అదే—మా వీధిలో—'

అర్థమైంది!

'ఛ్ఛ, ఏది ఇంకా—?'

అంతే సుమండీ! అక్షరాలా ఈ నాలుగు ముక్కలే—.

మర్నాడు లచ్చయ్యగారు స్వయంగా కంపెనీ ఆఫీసుకి వొచ్చేరాయె! 'అబ్బాయ్, నీతో మాట్లాడాలి' అన్నారు.

'మాట్లాడండీ!' అన్నాడుతను.

'ఇక్కడెలాగ? బైటికిరా!'

ఏమిటో, ఆఫీసురూంలో లేని సీక్రెసీ రోడ్డు మీదొస్తుందా? ఇంట్లో మొగుడున్నాడని సంతికెళ్ళి బట్టకట్టుకుందిట—.

ప్రొప్రయిటరుగార్నడిగి రోడ్డుమీద్దాకా వొచ్చాడు సూర్యం.

అయింది, అనుకున్నంతా అయింది చప్పున అడిగేస్తాడు. గాబోలు.

అంతకంటే చప్పున చేసెయ్యమంటాడు గాబోలు దేవుడా, ఈ ఆంధ్రకన్యలకేం గతి పట్టింది! వాళ్ళతోబాటు మాకూ—

'నిన్ను మా ఇంటికి తీసుకెళ్ళడం, మా వాళ్ళకి పరిచయం చెయ్యడం, నీలాడికి నేను రావడం. మాయింటికి మారిపోమనడం ఇవిచూసి నువ్వు ఏమయినా అనుకున్నావా నాయనా?' అన్నాడాయన వొక్కబిగిన,

'చెప్పండి—' తనెందుకు ముందు మాట్లాడం!

'చాలా పొరపాటు నాయనా! వృద్ధిలోకి రావల్సిన వాడివి—వెంకట్నారాయణగారంత పెదలాయన కడుపున పుట్టినవాడివి—అన్నిటికీమించి పాతికేళ్ళువిల్లి నూటపాతిక రూపాయలు తెచ్చుకుంటున్న వాడివి—ఈ ఆలోచన నీకే కలిగిందా లేక యింకెవరన్నా చెప్పారా అబ్బాయీ!'

శివశివా! హరిహరీ!

'నీకు మా అమ్మాయినిచ్చి పెళ్ళిచేద్దామన్న వుద్దేశంతో నేన్నిన్ను పరిచయం చేసుకున్నా ననుకున్నావా, వెర్రినాయనా! ఎంత తప్పది!'

డామిట్! కథ అడ్డంగాతిరిగింది! ఏదో చెప్పి కొనుక్కోవాలి.'

'ఛీఛీ!—నాకలాంటి వుద్దేశంలేదండీ!—అసలు నేనలా అనుకోనేలేదు. అలా అనుకోనేలేదు అలా అనుకోడానికింకా ఏదీ, మీరు...'అని గాభరా పడిపోయాడు సూర్యం.

'గాభరాపడకూ; తాపీగా ఆలోచించు! నేనిదే 'సెంట్'చెసి చాలా ఇనయ్యాను నేనూ, బాగా బతుకుతున్నవాణ్ణి. అంత నీచానికి దిగుతానని ఎలా అనుకున్నావోయ్! అసలటాంటి వుద్దేశమే నాకున్నట్టయితే, మీ అమ్మగారున్నారు, మీ అన్నయ్యగారున్నారు; వార్ని సంప్రదించకుండా ఏదేనా చేసేటంతటి వెర్రివాణ్ణి కాదు నాయనా! చూడూ, నా వయస్సెంతుంటుంది!...?"

'యాభై...' అని గొణుక్కున్నాడు సూర్యం.

'యాభైకాదు యాభై అయిదు! ఈ అయిదేళ్లలోనూ నేను క్రమపద్ధతిలో చెయ్యని వొక్కపని, ఒక్కటి!—ఎవ్వర్నయినా చూపించమనూ! అలాటిది నేను మేరేజీ అంత ఇంపార్టెంటు థింగుని ఇలా వొంకరగా అడ్డదారంట నడిపిస్తానా! నోస్టు డైరెక్ట్—'

ఎవరనుకున్నారూ? ఆయన తనని అడపెనప్పుడూ ఇంటికి పిల్చుకోడమూ, కాఫీలూ టిఫినూ యిచ్చేనూ వుండడమూ, ఇంట్లో ఎదిగిన అమ్మాయుండడమూ చూసి ఆయని లాటి అభిప్రాయంతో వున్నాడని తను అనుకున్నాడూ? ఇంకా అనుకున్నాడో లేదో! ఇదేమిటి తుపాను!.



అలంక

—చిత్రకారుడు : యం. డి. నెల్సన్]


ఏమయినాసరే అతన్నిహ రోడ్డుమీద మాటాడనివ్వకూడదు!

కొంచెం అదోలా పెట్టేసి సూర్యం, అతన్ని అసహ్యించుకుంటున్నట్టుగా (లేక పోతే ఆగేటట్టు లేదు!)—.

'అయ్యా! మొన్నటివరకు మీరెవరో నాకు తెలీదు. తెలుసుకుందామని నేను ప్రయత్నమూ చెయ్యలేదు—ఇంతకీ మీ యింటికి నేను రెండుసార్లే కదా వొచ్చాను! మీ అమ్మాయిని ఇప్పటిదాకా తలెత్తయినా చూడలేదు. అలాటిది నేనీ వుద్దేశంతో వున్నానని మీరెలా అనుకున్నారు?—లేకపోతే మీకే వచ్చి చెప్పాడు?—చెప్పండి వాడిడొక్క చీరేసాను!—తొక్క వారతీస్తాను!' అన్నాడు.

'ఏమో. నేనీవుద్దేశంతో వున్నానని నువ్వనుకుంటున్నట్టు తెలిసింది. అది చాలాపొరపాటయినటువంటి అభిప్రాయం. అటువంటి అభిప్రాయంతో అయితేమటుకు నువ్వు మాయింటికీ రావద్దు, నేను మీఇంటి దగ్గరికీ రాను. స్నేహితుల్లా అయితే నే...' అని అర్ధాంతరంగా నే వెళ్ళిపోయాడు.

దాంతో గొడవొదిలిందని సంతోషించాడు—అపును. ఇదో గొడవకింద వుంది

# నారసింహ లేహ్యము

బంగారుతో జేరినది. మేహము, నిశ్శక్తి, నిస్సత్తువ వగైరా హరించి బలము రక్తవృద్ధికల్గించును. 40 తు శబ్బి రు. 3-4-0. పోస్టేజిరు 1-1-0

పి. ఎ. ఎ అండికంపెనీ ఆయుర్వేద సమాజం, పెరిదేపి (PO) నెల్లూరుజిల్లా.

# ★ నాన్న వొద్దన్నాడు ★

ఈమధ్య మరీ ఈరకంవేట ఎక్కువయిపోతేనూ, తనూ అలాటిదే ఇదనుకున్నాడు. ఎలాగో ఒలాగ ఓడ విరగడైందిగదా అనుకున్నాడు.

కాని దాంతో వొదిలిందా?

ఈ గొడవయిన మూడో నాడు—

సుబ్బారావుని చూసి వొచ్చేస్తుంటే మళ్లీ కాంతానికి దొరికిపోయాడు సూర్యం.

'ఏమండీ, మాయింటికి రావడం మానేశారూ?'

'ఛ్ఛ! ఏంలేదూ.'

'రండి. మా నాన్నకి జరం, నిన్నట్నుంచీనూ'—

'ఓహో, అలాగునా?'

'అయితే లోపలికి రాదల్చుకోలేదా అండీ?'

'ఛ్ఛే, ఎందుకురానూ, (శాకపలీలా రోడ్డుమీద మాట్లాడ్డమంటే చిరాకూ.)'

దానాదేమిటి—రోడ్డుమీద నిలబెట్టి వెంగాణ్ణి ఇంట్లోకి రారా అని అడుగుతూ వుంటేను—పైగా అడుతీరిపోయిందిగా!

కొట్టైను డాక్టరుదగ్గిరకి కుర్రాణ్ణి సైకిలు మీదెక్కించి తీసుక్కెళ్లమందుకు పంపించాడు. బజారుకెళ్లి కమూరే (బెడ్డూ, బత్తాయి కాయలూ పట్టుకుని తనే గాంధీనగరం వెళ్లేడు.

అలా జరం తగ్గేవరకూ రోజూ వెళ్లేడు.

భోగటా లివి:—

వాళ్ళింట్లో ఎవరు చేసినా కాఫీ బాగుండదు.

కాంతంఅనబడే ఈ అమ్మాయికి పెళ్ళిమా కాలేదు గాని అవొచ్చుట. ఎందుకంటే వీళ్ళకి బావొకడున్నాడు. అతను వీళ్ళ మేనత్త కొడుకేను. అంతా అయిదేళ్ళకితం వుద్యోగం కోసం బెంగుళూరు వెళ్ళిపోయి ఎందులోనో పనిచేస్తున్నాట్ట. వాళ్ళమ్మా నాన్నా కూడా కాంతాన్నే చేసుకుంటారట. (అదే, కోడలుగాను.) కాని ఆ కుర్రాడే, (బావ,) ఈ అయిదేళ్ళబట్టీ రాజమండ్రీ సంవత్సరానికో సారొచ్చి పదిహేనురోజులుంటున్నా కాకినాడ ముచ్చటకేనా రాలేదుటా.

అయినాసరే వాడు దీన్ని పెళ్లాడుతాట (వాడికి దీన్నిస్తారట).

అడుతాడు గాబోలు. అడినా అడకపోయినా సూర్యం అడక్కరేదన్నమాట.

(అంచేత లచ్చయ్యగారా వుద్దేశంలో లేరన్నమాట.)

కూతుళ్ళిద్దరూ కొడుకులిద్దరికంటే పెద్దవాళ్ళు. అయినా అందరూ మంచివాళ్ళు. వాళ్ళు 'బొత్తిగా యీకాలప్పవాళ్ళు'. వాళ్ళకి 'వాళ్ళమ్మకీ నాన్నకీ వున్న చాదస్తమూ, పీనాసితనమూ లేవు'

అందరోకీ కాంతం తెలివితేటలయిందే గాక నిర్మొహమాటంగా మాట్లాడుతుంది. దానికి చదువుతో సంబంధంలేకుండా లోకజ్ఞానం పెరిగిందట. కాంతం తనకంటే చిన్నదిగదా అని అండీ అనడం మానేసి ఓ పావుగంట చూసి తనూ నువ్వు నువ్వనడం మొదలెట్టింది.

ఇది వొకందుకు మంచిదే ననుకున్నాడు సూర్యం కూడానూ.

పెళ్ళిగురించీ ఉద్యోగంగురించీ కాంతాని కున్న అభిప్రాయాలు సూర్యం చాలాఆసక్తితో విన్నాడు.

'మా బావా మేమూ చిన్నప్పుడంతో ఇదిగా వుండేవాళ్ళమూ, పెద్దయ్యాక యేం వెలగబెడతాడో అనుకునేవాళ్ళం. వాళ్ళ నాన్నా అమ్మమా (తంకి బియ్యేవో యమ్మేవో ప్యాసై కాకినాడకే కలెక్టరయిపోతాడన్నంత మురిసిపోయావాళు. ఇంతా బెంగుళూరువెళ్లి అక్కడ మెకానిక్కుట. ఏం మెకానిక్కులో, మెడ్రాసూ, బెంగుళూరూ మెకానిక్కు పనంటే ఏదో పెద్ద ఉద్యోగంకాబో లనుకోడం-వాళ్లు అక్కడ చేసేపని మేకులు ఊడదియ్యడం, స్క్రూ డ్రైవర్లు (తిప్పడంమ్మా. ఇక్కడ వీళ్ళ మావాడు మెకానిక్కంటే మావాడు ఫిటరనుకొని మురిసిపోడం. ఏడాదికోసారి ఏం వొస్తాడో వాళ్లదగ్గిరికి—మిగిలిన యాడాదిపాడుగులో మనియార్డరే కాదు కనీసం ఉత్తరం ముక్కైనా రాయడు. రాజమం(డొస్తే గంజిగుంటలో పొర్లాడినట్టు ఇరకాటంగా వుంటుందిట. ఎప్పుడో పారేదు కామోసని నేనంటే మా అత్త అదేమిటే అలా అంటావని నొచ్చుకుంది. మా అత్తకి మెకానిక్కంటే తెలీదనుకో,—' అంది ఓ సారి పూర్తిగా చేతులూ బుర్రా ఆడిస్తూనూ.


'అయితే నీకు మీ బావంటే ఇష్టం లేనప్పుడామాట చెప్పరాదు!' అన్నాడు సూర్యం, చూదామని—వాళ్ల చెల్లెలూ పెద్దతమ్ముడూ వున్నా లక్ష్యపెట్టక.

అవును! ఒకవేళ కాంతమే తనని 'శా' చేస్తే!

తను ఆ అపాయంనించీ తప్పించుకోవాలి. ఎందుకంటే మామయ్యగారి (అదే, లచ్చయ్యగారి) నోరు మంచిదిలాదు.

'ఎందుకిష్టంలేదూ! ఇష్టంలేదని పైకనడం ఎందుకు! అందువల్ల మరికొంత నోరుదండగ. ఇహ అక్కణ్ణించీ ఎందుకిష్టంలేదో ఏమిటో అన్నీ వొస్తాయి. -ఎందుకొచ్చిన గొడవలే- ఇష్టానికేముంది - నాలుగు రోజులు కలిసి మెలిసుంటే అదే వొస్తుంది ఇష్టం.'

(62-వ పేజీ చూడండి)



# ★ నాన్న వొద్దన్నాడు ★

(26–వ పేజీ తరువాయి)

'సినిమాలో చేరిపో!' అన్నాడు సూర్యం వొళ్ళుమండి.

'చేరడంమాటకేం గానీ, సినిమాకివెళదాం పదూ. దిక్కుమాలిన ఇల్లు ఎంతసేపూ తిన్నా కూచోనూ తిన్నా కూచోనూ. చెక్కు ఇదిగో ఉంది!' అంటూ మిగిలిన తమ్ముణ్ణి కూడా వెంటబెట్టుకు వొచ్చింది.

మరో నాడు కంపెనీకి శెలవయితే సాయంకాలం పూట రోడ్డుమీద తిరుగుతుంటే కనిపించి 'అమ్మయ్య మీ ఆఫీసుకి శెలవని తెలియక అక్కడికెళ్ళాను!—ఇవాళ నువ్వు మా కాలేజీకి రావలిసిందే! మా కాలేజీలో ఫంక్షనుంది. నేను పాడుతాను చూద్దుగాని పద' అంటూ పట్టుకుంది. ఇద్దరు స్నేహితులు తనతోవున్నారని తనంటే 'వాళ్ళనికూడా రమ్మనూ! కాలేజీలో కుర్చీలు కరువా ఏం?' అంది.

కాంతం సినిమాపాటలు పాడింది. త్యాగరాజ కృతొకటి జయదేవుడి అష్టపదొకటీ సినిమాల్లో వొస్తే అది పాడింది. అవి పాడాక ప్రేక్షకుల్లోంచి 'నాకెందు గోలు' పాటలన్నా పాడమని చీట్లు వెళ్ళాయి. సూర్యం లేచొచ్చేడు.

సాయంకాలం ఆఫీసుకే వొచ్చేసి తోచటం లేదంటే తనే సినిమాకి తీసికెళ్ళాడు.

* * *

కాంతం ఇంటోవుంటే ఒకలా వుంటుంది.

రోడ్డుమీదా, సినిమాలోనూ ఇంకోలా వుంటుంది.

అదే సూర్యానికి అర్థమవలేదు.

రెండిట్నీ క్రోడీకరించలేక పోయాడతను.

ఇంటో వుంటే—

సింపిల్ గా సుద్దగా మొహమాటంగా వుంటుంది మరీ బలవంతంవొచ్చినప్పుడుగాని ఒళ్ళు మండేటట్టు మాట్లాడదు

ఎంతసేపూ ఇల్లు నీటుగా వుంచడం గోడలకి మంచి బొమ్మలకేలండర్లూ గుమ్మాలకి రంగురంగుల లేసులతెరలూ వేలాడగట్టడం, టేబిలు క్లాతుమీద మడతలుపడకుండా పర్చడం—ఇవి మరిచిపోకుండా చేసేను.

బీరువాలో పుస్తకాలు అడ్డదిడ్డంగా వుండకూడదు. టేబిలుమీద పౌడరుడబ్బా స్నో సీసా, హేరాయిలు బాటిలూ వుండొచ్చు గాని వాటి వాడుక వల్ల ఏమాత్రం ధూళి, ముద్దా మరకా ఏం వుండటానికి లేదు.

మంచినీళ్ళూ, కాఫీ, టిఫినూ ఇలాంటి వెవరికయినా ఇస్తే చాలా ఒద్దికగా నీటుగా ముస్తాబుగా యివ్వడం.

ఇలాంటి గృహకృత్యాలో మెలకువలు చాలా యిష్టం సూర్యానికి. ఇంటిదగ్గర అతనో అరగంట కూచుంటే ఆ అరగంటా అతను కాంతంలో యీ అలంకార ప్రియత్వం గమనించేవాడు.

వీధిలోకెళ్తే,—

తోవ పొడూగునా విసుమనక, వయిన మనక వాగుతుంది.

కనపడినోళ్ళనలా వెక్కిరిస్తుంది. వొంకర్లు పెడుతుంది.

సమయ సందర్భానుసారంగా ఏవో చూపించి ఛలోక్తులు విసురుతుంది.

మొహమాటంలేకుండా అన్ని ప్రశ్నలూ అడుగుతుంది.

ఫ్రీగా కాఫీహోటళ్ళకి వొచ్చేస్తుంది.

పలుగురూ ఏమనుకుంటారో అన్న బెరుకు లేనట్టుంటుంది.

చూస్తే యీ రెండోకూడా సూర్యానికి ఇష్టమే, అతనికో భయం వున్నప్పటికీని.

అతనందుకే భయపడాడు.

తనది కానివస్తువు కాంతం – రెండు రకాలుగా.

ఒకటి – వాళ్ళ నాన్న అలాటయిడియా పెట్టుకోవొద్దని నడిరోడ్డుమీద చెప్పడం.

రెండు – వాళ్ళకి డబ్బువుండడం, అతన్ని కాంతం ఓసక్క వెక్కిరించినా ఇవపడ కలగడల – (కాంతం ఎవర్నయినా వెక్కిరించగలదు, తననికూడా...)

తనది కానటువంటి ఈ వస్తువు (!) ని తను ఇష్టపడి ఎప్పటికీ ప్రయోజనం లేకపోగా ప్రమాదం—

కాని ఇష్టంతో సంబంధంలేనిది హిప్వరి–

ఓసారి అతను కుర్చీలో కూచుని ఏదో చదువుతూ కాంతంతో టీ మాటాడుతున్నాడు; వాళ్ళ నాన్న రఘురామయ్యని వీధిలోంచొచ్చి 'రామారావ్! మీ బావ, రేపు ఇరవై వొకటిని వొస్తున్నాట. ఈసారి కొకినాడా వొస్తున్నాను మామయ్యా, కాంతం ఇంగిలీషు మాటాడకపోతే వొప్పుగోనంటూ ఉత్తరం రాశాడు' అన్నాడు

కాంతం టేబిలుమీద ఫలరువేజులో కొత్తరకం కాయితప్పూలు పెడుతూ, ఇటు తిరిగి 'ఇరవైవొకటా' ఇంకా పదిరోజులుందిగా,' అంది.

ఆయన వినిపించుకోకుండా 'రాజమండ్రీ నించి సోమశేఖరంగారనీ, లెక్చరరుగారు వాళ్ళబ్బాయిని తీసుకొని రేపు మధ్యాహ్నం మూడింటికి వొస్తారే!' అంటూ లోపలికి వెళ్ళాడు.

'వాళ్ళెవరు?' అన్నాడు సూర్యం.

'ఏమో!'

'పెళ్ళివారనుకుంటానే?' అన్నాడు సూర్యం, ఓ నిముషం వుండి.

ఇంతట్లో ఆయనొచ్చి 'అఁ, పెళ్ళివారే. సోమశేఖరంగారని, రాజమండ్రీ కాలేజీలో లెక్చరరుగారబ్బాయట; యూనివర్సిటీలో డాక్టరేటుకి చదువుతున్నాట్ట—' అన్నాడు ఉత్సాహంగా.

'చేసేయండి వేగిరం పెళ్ళి. ఇహ కాంతాన్నింట్లో వుంచకూడదు. ఒళ్ళూ మనసూ పూర్తిగా ఎదిగిపోయింది' అన్నాడు సూర్యం.

"నువ్వొకడివా ఏమిటి! మా నాన్నకి సాయం?" అంది కాంతం.

"ఏం పెద్ద కబుర్లెందుకు, పెళ్ళెప్పటికి తప్పదూ, ఆడపిల్లవి గనక! ఈడొచ్చింది గనక అసలే తప్పదూ. మంచి సంబంధం దొరికితే అంతకంటే తప్పదూ. ఎన్నాళ్ళిలా అడివిలో సింగిలా సరదా తిరుగుదామనుకుంటున్నావ్?" అని సూర్యం నవ్వాడు.

'చాలెద్దు' అని ఇంట్లోకి పోయింది కాంతం.

"మంచో చెడ్డో, చిన్నవాణ్ణి చెప్పేనను కోక, వోపదివేలు పోతే పోయింది. బాగా చదువుకున్న వాడికే ఇచ్చి చెయ్యండి, విద్య ధనమున్నాయని చదువులేని వాడిచేతులో పెట్టక! భూముల్ని నమ్మి జమీందారుల మయారు?" అన్నాడు సూర్యం.

'అదే నేనూ ఆలోచిస్తున్నాను. ఇప్పుడు, నా మేనల్లుడైనా, ఇంటరు రాజమండ్రీలోనే ప్యాసయ్యాడు. బియ్యేడి ఎప్లయి చేశాడు. సీటు ఎంతకీ రాకపోతే ఎందుకైనా మంచిదని వో అయిదువేలు పుచ్చుకుని మద్రాసు వెళ్ళేడు. మరి ఏ కారణంవల్లో, సీటు దొరికిందే గాదు. ఛస్, సీటు దొరకలేదంటూ ఇంటికేం వెడతానని అలా బెంగుళూరు వెళిపోయి అక్కడ ఏదో మెకానిక్కు చదివి ఇప్పుడు బెంగుళూర్లోనే సెటిలయిపోయాడు. వాడికేనా ఏం తక్కువలేదు. టూఫిఫ్టీ డ్రా చేస్తాడు. రాజమండ్రీలో వో మేడుంది. పాతిక వేలు చేస్తుంది. వెనకా ముందూ ఇద్దరన్నదమ్ములున్నారనుకో—ఎవరుద్యోగాలు వాళ్ళు చేసుకుంటున్నారు'

'అయినా సరేనండీ—పిల్ల శుభ్రమైనదీ, తెలివయిందీ, చదివిందీనూ. వెనకటి మాటలాగున్నా యిప్పుడు కులహీనమైనా సరే విద్యాహీనుడుండకూడదు. అలాంటప్పుడు పెద్దసమ్మంధమయినా సరే, అయ్యమ్మే పేసయి వతన్ని వొదలకండి. ఎప్పటికయినా. మా కారూ, ఇంటరింటరే, యమ్మే యమ్మేవే!'

'ఎంతమాటా! అందుకేగా, వాళ్ళొస్తామంటే రమ్మని రాసి పడేశాను?'

* * *

సూర్యం తన్ని తాను సముదాయించుకో వలసి వచ్చింది.

మందలించుకోవలసీ వచ్చింది.

మనసా, నేన్నిటు చాలా రోజుల్నించీ చెబుతున్నదేమిటీ, అని. వాళ్లు నిన్ను ఆ లెక్కలోంచి ఎప్పుడో తీసేశారు. ప్రత్యేకించి ఆయన అది సిషూరమూ అమ్మాయి ఏకవచన ప్రయోగమూ, నిర్మొగమాటమూ చూసైనా బోధపర్చుకోని నిన్ను ఏమనాలీ అని? అవును. వాళ్ళకి ఏంపొరపాటులేదు. వాళ్ళేమీ తప్పుదారి తొక్కించ లేదు. అందులో అతను-తను తప్పుదారి పట్టబోతూ వుంటే మందలించాడు. కాని సూర్యానికి ఒక్కటి బోధపడలేదు.

తను అలా ఆలోచించి బోధపడ్డంలేదని బాధపడక్కర్లేదసలు. కాని అతను అలా వుండలేకున్నాడు.

తను ఆఅమ్మాయిని పెళ్లాడ్డానికి పనికి రాడా?

ఎందుకు పనికిరాడు!

తను బి. యస్సీ పాసయ్యాడు. నూటపాతికరూపాయలే ప్రస్తుతం కంపెనీ ఇస్తున్నా రేపు ఎక్కువివ్వడానికిచాన్సుంది ఈ ట్రాన్స్‌పోర్టు కంపెని గవర్నమెంటు తీసుకుంటే గవర్నమెంటుఉద్యోగమేఅయిపోతుంది తనది. కాకపోయినా కంపెనీ వుద్యోగాలు అంత చచ్చిపోయిలేవు.

ఆస్తిలేకపోయినా అప్పు లేదు. అన్నగారా, ఏదో లాయరు. తనకోకాణీ ఇవ్వవలసినవాడేగాని తనదగ్గిర తీసుకోవలసిన వాడుకాడు. తనని పెద్దచదువేదైనా చదువుకోమనీ, విశాఖపట్నంలో వున్న ఇంటి తాలూకు సగం ఎప్పుడు కావలసే అప్పుడు ఎలాగకావలస్తే అలాగ ఇచ్చేస్తాననే అంటున్నాడు.

వంశ సాంప్రదాయమా,-లచ్చయ్యగారింగనే ఎరుగుదురు!

అలాటి తనని ఈ లచ్చయ్యగారు వరుల లిష్టులో ఎందుకు చేర్చలేదు?

ఏమో!

ఆయన చాలా ఆస్తిపరుడా?

మాటల సందర్భంలో తనకి డెబ్బయి అయిదువేలు నగదుందనీ పొలంమీద ఏడాదికి పది గరిశెలు వస్తాయనీ ఆయన సూచించాడు.

పోస్తే?

ఇద్దరాడపిల్లల పెళ్ళి శుభ్రంగా చేశాక ఇద్దరు మొగపిల్లలూ బాగా చదువుకొని పంచుకుంటే ఇదేమంత పెద్దాస్తింకాదు.

పైగా లచ్చయ్యగారూ లచ్చమ్మగారూ ముసిలయి పోలేదు.

అయినప్పుడాయన ఆస్తిపరుణ్ణని అనుకోడంలో ఏమంత చరిత్రారం లేదు.

తనకి తలీ అన్నగారూ వున్నారని లచ్చయ్యగారికీ తెలుసును.

సక్రమంగా వారిద్వారా తప్ప ఏవిధమైన సంబంధ బాంధవ్యాలూ జరపనని ఆయన సూచించాడు. సూచించడమేమిటి, ప్రకటించాడు.

వాళ్ళని ఈయన అడగలేదు.

అడిగితే వాళ్ళు రాయనే రాద్దురు.

పోనీ, తనే, ఈయన్ని సంప్రదించమని వారికి రాసే?

అది వాళ్ళొప్పుకోరు.

అది కులాచారంకాదు.

మొగవాడు ప్రెయివేటుగా ఆడదాన్ని కాళ్ళా వేళ్ళా పడి నువ్వు నాకు కావాలి, నువ్వులేందే బతకలేనంటూ అడ్డమైన ప్రమాణాలూ చెయొచ్చును.

అది లోకాచారం.

కాని మావాడికి మీ పిల్ల నివ్వమంటూ పబ్లికున అడగకూడదు.

అది కులాచారం కాదు.

ఎలాగ?

ఎవరో ఎదురుకుండావొస్తూ పలకరించినట్టుంది.

తలెత్తి చూశాడు. వేణుగోపాలస్వామి ఆలయందాకా వొచ్చాడు.

చేతులు రెండూ తెలియకుండా నమస్కారం చేశాయి.

వారిద్దరూ సత్యనారాయణగారూ కామేశ్వరావుగారున్నూ-తండ్రిగారితో లా చదివేరట.

సత్యనారాయణగారందుకున్నారు."ఏమబ్బాయీ, కనిపించడం లేదూ. పని వొత్తిడిగా వుందా?" అని-

'ఔ లేదండీ.'

'మీ అన్నయ్యనించి ఉత్తరాలొస్తున్నాయా?'

'ఒస్తున్నాయండీ-'

'నీకేమయినా పెళ్లిసమంధాలు చూస్తున్నాడా?'

'లేదండీ-'

'అందుకని-నువ్వే చూసుకుంటున్నావన్నమాట!' అని ఆయన నవ్వాడు. గుండె కలుక్కుమంది.

'ఏం మాట్లాడవేం-నువ్వు లాయాచీల లచ్చయ్య కూతుర్ని చేసుకుంటావటగా!'

"లేదండీ-"

"ఏమిటి లేదండీ-ఇంకా పెళ్ళి కాలేదనా దావర్థం?" అని చమత్కరించారు కామేశ్వరావుగారు.

'మొన్న మీరిద్దరూ కలిసి తిరుగుతూంటే పెళ్ళి అయిపోయిందనుకున్నాను. కాని ఇవాళ క్లబ్బులో తెలిసింది; ఇంకా పెళ్ళి కాలేదనీ, ఇంకా "వూయింగు"లోనే వుందని."

ఇంతవరకూ వొచ్చిందన్నమాట.

పొరపాటే—

కాకినాడంత సిటీలో ఒక్క మగాడూ ఒక్క ఆడది కలిసిన ఒక్క చెంటు. కలిసి తిరిగితే సముద్రంలో కాకిరెట్టలా గమనించేవారెవరని అనుకున్నాడు తను.

గమనించేవారు కాకినాడలోనే కాదు. కలకత్తాలోనూ గమనిస్తారు.

ఓహారకంగా తిరిగాడా తను కాంతంతో! నెలా పదిహేనురోజుల్లో నాలుగు సినిమాలూ, ఒక నాటకం, ఒక కాలేజిలో ఫంక్షనూ ఎన్నోసార్లు హోటలుకి.

నిజంగా పెళ్లాడినవాళ్ళే అలా తిరగరు. (నిజంగా పెళ్లాడినవాళ్ళు అలా తిరగరు)

అందులో ఆ కాంతం వుండే-దాన్నేం చేస్తే పాపం?

పబ్లిసు మెయిన్‌రోడుమీద సైకిలేసుకు పోతున్నా లక్ష్యపెట్టక-'ఏయ్ సూర్యం, నిన్నే!' అని స్పష్టంగా పిలుస్తుంది. ఆగే వరకూ విడిచిపెట్టదు.

ఛా! ఇహ ఆపాలి.

* * *

మూడురోజులు సూర్యం గాంధీనగరం వెళ్ళలేదు.

నాలుగోనాడు కంపెనీకి శెలవు. ఇంట్లోనే వుండిపోయాడు.

సాయంకాలం ఆరింటికి పోస్టువొచ్చింది. అది ఎక్స్‌ప్రెస్ డెలివరీ-

విప్పిచూస్తే దాన్నిండా ఆశ్చర్యంవుంది.

తల్లిగారూ అన్నగారూ రాసిన ఉత్తరమది.

ఇక్కడ తను 'నడుపుతున్న నవప్రణయం' విశాఖపట్నం వెళ్ళింది.

జాగర్తగా వుండమని హెచ్చరిక.

ఈ లాయరు సత్యనారాయణగారే రాసివుంటారు అన్నగారిక్కి-

ఈలాయరున్నారే, వీళ్లు...

ఊం-ఎందుకులే.

అన్నగారులాయరు;తండ్రిగారులాయరు,

కాయితం విసుక్కుని వెంటనే జవాబు వ్రాశాడు. అదంతా వట్టిదే-అలాటి వేవీ నమ్మొద్దనీ-

చించేసి మళ్ళా రాశాడు. నిజమే గాని అదంతా ఒక ఫ్రెండ్లీ ఎఫయిర్ తప్ప అంత కుమించేమీ లేదనీ; ఎలాగయినా ఇహమీదట మానేస్తాననీ, ఇప్పటికే తగ్గించుకున్నాననీ-దీంట్లో సుమారుగా జరిగిందంతా రాశాడు. టూకీగా.

పెరట్లోకి బాత్‌రూమ్‌లోకి వెళ్ళొచ్చేసరికి కుర్చీలో కాంతం కూచోనుంది.

'అరె!' అన్నాడు సూర్యం.

కాంతం లేచి మంచందగ్గర కెళ్లి కూచుంది సూర్యం తువాలుతో చేతులు తుడుచుకొని కూచున్నాడు కుర్చీలో.

'ఏం, ఇలా వొచ్చావు కాంతం!'


*డిస్మెంసాల్
కుసుమ, బహిష్టునొప్పులకు
అద్భుతముగాపనిచేయును
వివరములకు — AGENTS
R.K.BROTHERS
4/27. RAJAHMUNDRY.

# ★ నాన్న వొద్దన్నాడు ★

'ఊరికనే. ఏం, రావడం మానేశావ్?'

'బావుంది. నీకోసం పెళ్ళికొడుకులొస్తూ వుంటే నేనెందుకూ అక్కడికి? పెళ్ళి కొస్తా చెప్పడానికా! వెనకటికి ఓ బావగారు మరిదిని అడిగాట నీకు జోరీగల జోగారావు తెలుసా అని; ఆc. నాకెందుకు తెలీదు, అక్కయ్య పెళ్ళయ్యేదాకా అక్కయ్యను పెళ్ళాడుతానని రోజూ మవంటి కొచ్చే వాడుకదా, అన్నాట్ట మరిది.'

'కట్టిపెడుదూ, నీ ఇకసకలూ—'

'కట్టిపెట్టాను. అసలు సంగతి చెప్పు. నువ్వెందుకొచ్చినట్టు? చీకటడ్డాది. చాలా దూరం వెళ్ళాలి నువ్వు. వేగిరం బయల్దేరు. నేను దిగబెట్టాలంటే కష్టం మాళ్ళానూ'

'పోనీ నువ్వంత దిగబెట్టలేకపోతే రాత్రి కిక్కడేవుండి పొద్దుట వెళతానే'

'అబ్బో, అబ్బో, చాలా జోరుగావుందే కథ! అంతపనుందా?'

'అవును గానీ—'

'కానీ—'

'నీ టేబిలుమీద ఉత్తరం చూశాను'

సూర్యం రెండు మూడు నిమిషాలు మాటాడలేదు. అతను మళ్ళీ ఉత్తరంతీసి చదువుకున్నాడు. నిజానికి అందులో కాంతం చూడకూడనిది ఏమీ లేదు.

'సరేలే—' అన్నాడు. 'అది ఒకందుకు మంచిదే. నేనిన్నితో చెప్పడం యెలాగా అని ఇదవుతున్నాను!'

'నిజంగా నీ వుద్దేశం అంతేనా?'

'నీతో నేనీ విషయం మాటాడలేను.'

'ఏం?'

'మనమిద్దరం ఈ సంగతి ఇంతకి ముందు అనుకోంకే?'

'నిజమే అనుకో—కానీ నువ్వు ఆలోచించకుండా ఈ విషయంలో మాట్లాడగలవని నాకూ తెలుసు. అంచేత దాగుడుమూతలు మానేయి. నేనీ సంగతి తేల్చుకోడానికే వొచ్చాను.'

'ఏమిటో నీ గొడవ. నన్నేమిటిలా వేపుకు తింటున్నావివాళ? మనం ఎప్పుడూ ఇలా కతుగా మాట్లాడుకోలేదు.'

'ప్స! నువ్వు అడ్డదిడ్డంగా మాట్లాడ్డం మానుతావా లేదా?'

ఈ మాటకి సూర్యానికి తెలివొచ్చింది.

'ఏమిటి కాంతమూ ఇవాళ అలా వున్నావూ?'

'ఏం లేదూ. నేను చెప్పలేకనే పోతున్నాను. నువ్వు మూడ్ చెడగొట్టకొని ఇష్టానుసారం మాట్లాడుతావు. సరిగా చెప్పవు; సరిగా అడగనివ్వవు. అడుగుదామని రావడం నాదే తెలివితక్కువ. నీచేత అడిగించి నేనే ఇలా మాట్లాడితే?'

రెండు నిమిషాలు సూర్యం ఆలోచనలో పడ్డాడు.

అవును కాంతం తనని ఈ ముఖ్య విషయం అడుగుదామనుకొంది.

ఆ జవాబు తనకి వుందిగా.

'నువ్వు నన్ను పెళ్ళాడుదామనుకున్నావా సూర్యం?'

'నేనేం చెప్పగల్ను? కొన్ని పరిస్థితుల్లో అయితే అనుకుందునేమో. ఇప్పుడు అలా ఏం అనుకోడం లేదు.'

'ఏం?'

'ఏమంటే?—ఏం లేదన్నమాటే—మీ నాన్న నడిగడ్డమీద నిలబడి నాకూతుర్ని పెళ్ళాడే వుద్దేశం వుంటే మా యింటికే రావొద్దన్నాడు.—రెండోది ఏమిటండీ.'

'ఆగావేం?'

'—ఏముంది-నీకూ ఒక బావ వున్నాడనీ అతన్ని నీకూ నిన్ను అతనికీ జతచేసి అంటున్నారనీ, తెలిసిందిగా! ఇహ నేను కూడా నిన్ను పెళ్ళాడుదామనుకోడం ఎందుకూ? పైగా-ఇంకో విశేషం ఏమిటంటే నేనుఎదర తిరుగుతూ వుండీ మీ బావా వుండి మీ నాన్న పై సంబంధాలు వెతకడం మానుకోడం లేదు; ఇహ నాకెందుకూ అనుమానం?'

'నాకివాళే తెలిసింది—మా నాన్న నిన్ను దగాచేశాడు. ఆయ నేమనుకున్నాడంటే—దిక్కుమాల్ని పాకులాట!— మనిద్దర్నీ ఫ్రీగా తిరగనిచ్చాడు. మనం ఎప్పుడూ అనుకోకపోయినా మనం బాగా స్నేహం చేసుకున్నాం. నీ అంతట నువ్వే మా వాళ్ళ ద్వారా ప్రయత్నం చేస్తావనుకొని మొదట్లో చెప్పకుండా నిన్ను దగాచేశాడు!'

'హాఁ; నేనే ప్రయత్నం చేస్తే?'

'ఏముంది, మర్యాదగా కట్నం ఎక్కడ తాకూ!'

'ఓస్, ఇంతేగద! నాకసలు కట్నం పుచ్చుకోవాలని లేదు.'

'నీకు పుచ్చుకుందామని లేకపోతే సరా? నాకు తేదామనుంది. డబ్బు తెస్తే పనికిరాదని నువ్వా అనవు.'

'లాభం లేదు. కట్టిపెట్టు. డబ్బుగురించి కూడా నీకు చాలా ఘోరమైన అయిడియాలున్నాయి ఈ పరిస్థితుల్లో మనం కనీసం డబ్బుగురించైనా ఇంతకంటే మాట్లాడక పోడం మంచిది.'

'మాట్లాడెయ్యటం అంతకంటే మంచిదీ. డబ్బు శాశ్వతమూ అనీ, ఇవాళవుంటే రేపు వుండదనీ, ఏదో చాలా తేలిగ్గా మాట్లాడతారుకొందరు. అలాటి ఘోరమైన అయిడియాలు చూస్తే నాకూ చికాకేను. ఇంతకీ పదివేలు కట్నం నే తెస్తే ఎదర పదివేలూ పోసి నువ్వు నాకు బంగారం వగైరాలు దిగెయ్యాక్కర్లేదు, నేనలాటివి మొయ్యాలేను. ఇహ తేకుండా వుండడమంటావా, డబ్బు లక్షా యాభై వేలు నాన్న దగ్గిరే వుండిపోవడం నాకంతకంటే యిష్టం లేదు. తెలివున్న వాళ్ళెవరైనా యీ పరిస్థితుల్లో నాన్న డబ్బుని సక్రమంగా వుపయోగించుకుంటారు. నువ్వుమాత్రం ఎల్లా ఇలా కంపెనీలో గుమాస్తాగా వుండిపోదామని అనుకుంటున్నావో లేదో నాకు తెలీదూ? పదుసైనమామగారో సీయంబీబీయస్ చదువుతానని నువ్వు నాన్నతో అనలేదూ?'

'ఏమో, అదంతా నేననుకోలేదు. నిన్ను నాకు పెళ్ళిచేసే వుద్దేశంలేదని మీ నాన్న ఢంకా మీద దెబ్బకొట్టి చెబితేనే!—అందుకేగా, నిన్ను గురించి నేను ఆలోచించడమూ మానుకున్నానూ!'

'మానుకుంటే మళ్ళీ జ్ఞాపకం తెచ్చుకోవచ్చుగానీ-నాన్న వుద్దేశం యిదీఅని ఇవాళ ఆయనే అమ్మతో చెబుతున్నారు. నా వుద్దేశం ఏమిటంటే, యిలా నిన్నూ నన్నూ ఫూల్స్ చేసి ఆయన తనకీ వుద్దేశం లేదంటూ నిన్ను దగాచేశాడే, యిది నీకెలా అనిపిస్తోందో అని. మా నాన్న చేసే అవకతవక పనన్నిటికీ నేను జవాబుదారీ కాదుగానీ, ఇంతకంటే వీధిని పడటం నాకిష్టం లేదు. నువ్వు వొద్దూ అంటే ఆయన్ని రేపునీ పట్నం వెళ్ళొద్దనే చెప్తాను.'

'ఏమో ఇందులో దగా ఏమిటో నాకర్థం కాలేదు. ఓ విధంగా ఆయన మనకి ప్రేమించుకునే అవకాశం యిచ్చాడంటాన్నేను. మనం ఒకళ్ళనొకళ్ళు 'పెళ్ళి' అనే బహుమానం లేకుండా ఏమాత్రం ఆదరించుకుంటామో చూద్దామనీ, అవసరమైతే ఆ బహుమానం అప్పుడే యివ్వొచ్చని మీ నాన్న యీపాను వేశాడు. మనం చాలా బాగా ఆకర్షించుకొని 'పెళ్ళి' వుండదనుకొని ఎవళ్ళ లిమిట్సులో వాళ్ళున్నాం. ఫస్టుగావుంది నాకు నచ్చిందిసుమా' అన్నాడు సూర్యం.

కాంతం తలొంచేస్తోంది' అప్పుడే.

సూర్యం లేచి మంచం దగ్గరకు వెళ్తూ 'ఇంతకీ' నీమాటే చెప్పావు కావు. నీకు మీ బావంటే ఇష్టమున్నాదూ?' అన్నాడు.

'ఆఁ బావా లేదు, వాడెప్పుడో ఏ ఆరవదాన్నో కన్నడదాన్నో ఇద్దరు ముగ్గురు పిల్లల్తో తీసుకొస్తాడు. అంతవరకూ వస్తున్నాడని వదంతి - అయితేనే వెళ్తా లే! పోయిందిగా!'

'అందుకు రాత్రికి ఇక్కడే వుందామనొచ్చినట్టున్నావ్!' ★

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna at The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Editor S. Sambhu Prásad